# టీఎస్‌పీఎస్సీ – గ్రూప్ II
## పేపర్ – I
## జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్
## మోడల్ పేపర్

**సమయం: 150 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2015 నవంబరులో 'షింగ్ జె నంబర్ – 1' అనే పేరు కలిగిన ఏ దేశానికి చెందిన మర మనిషి 54 గంటల్లో 134 కి.మీ. నడిచి గిన్నిస్ ప్రపంచ రికార్డును సృష్టించింది?

ఎ) అమెరికా బి) జపాన్ సి) దక్షిణకొరియా డి) చైనా

**2.** 2015 నవంబరులో ఏ యుద్ధనౌక నుంచి సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణి బ్రహ్మోస్‌ను విజయవంతంగా పరీక్షించారు?

ఎ) ఐఎన్ఎస్ కోచి బి) ఐఎన్ఎస్ శక్తి

సి) ఐఎన్ఎస్ విరాట్ డి) ఐఎన్ఎస్ విక్రాంత్

**3.** గంగూభాయ్ భంబురే అనే 93 ఏళ్ల మహిళ ఇటీవల ఏ రాష్ట్ర గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించి వార్తల్లో నిలిచారు?

ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర సి) ఉత్తర్‌ప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

**4.** 2015 నవంబరులో మరణించిన సయీద్ జాఫ్రే ఏ రంగానికి చెందిన ప్రముఖుడు?

ఎ) క్రికెటర్ బి) సినీనటుడు సి) రచయిత డి) రాజకీయవేత్త

**5.** కిందివారిలో ఐరోపా కమిషన్ అధ్యక్షుడు?

ఎ) తయ్యిప్ ఎర్డోగాన్ బి) డొనాల్డ్ టస్క్ సి) జీన్ క్లాడ్ జంకర్ డి) మారియానో రజోయ్

**6.** గోవింద్ వల్లభ్ పంత్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) బిహార్ బి) ఝార్ఖండ్ సి) జమ్మూకశ్మీర్ డి) ఉత్తరాఖండ్

**7.** భారత్ – అమెరికా విధాన ప్రణాళిక తొలి చర్చలు 2015 నవంబరులో ఎక్కడ జరిగాయి?

ఎ) దిల్లీ బి) న్యూయార్క్ సి) కోల్‌కతా డి) వాషింగ్టన్

**8.** అంతర్జాతీయ రుణ దాతలతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం గ్రీసు ఎంత మొత్తంలో ఉద్దీపన నిధులను పొందనుంది?

ఎ) 6 బిలియన్ యూరోలు బి) 9 బిలియన్ యూరోలు

సి) 12 బిలియన్ యూరోలు డి) 15 బిలియన్ యూరోలు

**9.** ప్రపంచ జలమండలి గవర్నరుగా ఇటీవల నియమితులైన భారతీయుడు?

ఎ) రాజేష్ అరోరా బి) నచికేత్ మోర్ సి) రామకృష్ణ త్రిపాఠీ డి) పృథ్వీరాజ్ సింగ్

**10.** కేంద్ర గృహనిర్మాణం, పట్టణ పేదరిక నిర్మూలన మంత్రిత్వ శాఖ తెలంగాణలోని పది నగరాల్లో ఎన్ని ఇళ్లు నిర్మించేందుకు ఇటీవల ఆమోదం తెలిపింది?

ఎ) 6,290 బి) 8,290 సి) 10,290 డి) 12,290

**11.** రూ. 338.58 కోట్ల వ్యయంతో దేశంలోనే తొలిసారిగా ఏ నగరంలో 'జీవవైద్య పరిశోధనలకు జాతీయ వనరుల వ్యవస్థ (ఎన్ఏఆర్ఎఫ్)' పేరుతో పరిశోధన – అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఇటీవల కేంద్ర కేబినెట్ నిర్ణయించింది?

ఎ) ఢిల్లీ బి) బెంగళూరు సి) చెన్నై డి) హైదరాబాద్

**12.** కేంద్ర సాహిత్య అకాడమీ 'యువ పురస్కార్ – 2015' పొందిన తెలంగాణ రచయిత?

ఎ) ములకనూరి జగదీష్ బి) కట్టెల ప్రభాకరరావు

సి) పూదోట రంగారెడ్డి డి) పసునూరి రవీందర్

**13.** ఆసియా పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ (అపెక్)ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?

ఎ) 1969 బి) 1979 సి) 1989 డి) 1999

**14.** ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎకనామిక్స్ అండ్ పీస్ సంస్థ రూపొందించిన '2014లో ఉగ్రవాదంతో అత్యంత ఎక్కువగా ప్రభావితమైన 162 దేశాల జాబితా'లో భారత్ స్థానం?

ఎ) 2 బి) 4 సి) 6 డి) 8

**15.** ఆడంబర వివాహాలకు అడ్డుకట్ట వేసే ప్రైవేటు బిల్లును ఇటీవల ఏ రాష్ట్ర విధాన సభలో ప్రవేశపెట్టారు?

ఎ) తెలంగాణ బి) కర్ణాటక సి) ఆంధ్రప్రదేశ్ డి) మహారాష్ట్ర

**16.** భారతీయ పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర మండలి ఛైర్‌పర్సన్‌ను గుర్తించండి.

ఎ) వనితా దాట్ల బి) అనితా గౌర్ సి) స్వాతి పిరమాల్ డి) అరుంధతీ సింగ్

**17.** ప్రభుత్వ గణాంకాల ప్రకారం తెలంగాణలోని ఎస్సీ ప్రజానీకంలో పశుసంపద లేని కుటుంబాలు?

ఎ) 62.3% బి) 72.3% సి) 82.3% డి) 92.3%

**18.** తెలంగాణ ప్రభుత్వం ముస్లిం రిజర్వేషన్లను ఎంత శాతం ఏర్పాటు చేసింది?

ఎ) 10% బి) 12% సి) 14% డి) 16%

**19.** ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014–15 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో పారిశ్రామికరంగ వృద్ధి?

ఎ) 4.1% బి) 5.1% సి) 6.1% డి) 7.1%

**20.** ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2014–15 ఖరీఫ్‌లో తెలంగాణలో ఆహారధాన్యాల ఉత్పత్తి? (లక్షల టన్నుల్లో)

ఎ) 14.30 బి) 24.30 సి) 34.30 డి) 44.30

**21.** హరితహారం కార్యక్రమం కింద మూడేళ్ల కాలంలో ఎన్ని మొక్కలు రాష్ట్రవ్యాప్తంగా నాటాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

ఎ) 130 కోట్లు బి) 180 కోట్లు సి) 230 కోట్లు డి) 280 కోట్లు

**22.** తెలంగాణ రాష్ట్ర మొత్తం భూభాగంలో అటవీ శాతం?

ఎ) 17.11% బి) 21.11% సి) 25.11% డి) 29.11%

**23.** తెలంగాణలో అత్యధిక అక్షరాస్యత కలిగిన జిల్లా?

ఎ) హైదరాబాద్ బి) కరీంనగర్ సి) రంగారెడ్డి డి) మెదక్

**24.** తెలంగాణలో ప్రస్తుతమున్న 4320 మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని 2018 నాటికి ఎన్ని మెగావాట్లకు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది?

ఎ) 20,675 మెగావాట్లు బి) 23,675 మెగావాట్లు సి) 26,675 మెగావాట్లు డి) 29,675 మెగావాట్లు

**25.** తెలంగాణలో మొత్తం జాతీయ రహదారుల పొడవు?

ఎ) 1592 కి.మీ. బి) 2592 కి.మీ. సి) 3592 కి.మీ. డి) 4592 కి.మీ.

**26.** 2015 మార్చిలో ఏ దేశ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోదీ ఆ దేశ సముద్ర గస్తీ దళానికి చెందిన యుద్ధ నౌక 'బర్రాకుడా'ను ప్రారంభించారు?

ఎ) శ్రీలంక బి) నేపాల్ సి) భూటాన్ డి) మారిషస్

**27.** ఏ దేశంలో రబీంద్రనాథ్ ఠాగూర్ మ్యూజియం ఏర్పాటుకు ఇటీవల భారత్ ఒప్పందం కుదుర్చుకుంది?

ఎ) శ్రీలంక బి) నేపాల్ సి) బంగ్లాదేశ్ డి) భూటాన్

**28.** విపత్తుల ప్రమాద తీవ్రతను తగ్గించే లక్ష్యంతో ఏ సంవత్సరంలో ఐరాస 'హయగో' కార్యాచరణ ప్రణాళికను విడుదల చేసింది?

ఎ) 2003 బి) 2005 సి) 2007 డి) 2009

**29.** సామాజిక అనుసంధాన వేదిక 'ఫేస్‌బుక్'లో ఉంచే సమాచారంపై అభ్యంతరం వ్యక్తం చేసి, దాన్ని తొలగించాల్సిందిగా కోరే దేశాల్లో ఏ దేశం అగ్రస్థానంలో ఉన్నట్లు ఇటీవల ఫేస్‌బుక్ వెల్లడించింది?

ఎ) భారత్ బి) వాటికన్‌సిటీ సి) చైనా డి) సౌదీఅరేబియా

**30.** క్రిస్టీన్ లగార్డే ఏ సంస్థకు అధిపతిగా ఉన్నారు?

ఎ) ప్రపంచబ్యాంకు బి) ఐఎంఎఫ్ సి) యూఎన్‌డీపీ డి) యూఎన్‌ఈపీ

**31.** బ్రిటన్‌లోని ప్రఖ్యాత శాస్త్రీయ సంస్థ రాయల్ సొసైటీ అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన భారత సంతతి శాస్త్రవేత్తను గుర్తించండి.

ఎ) అమర్త్యసేన్ బి) శేఖర్ బసు

సి) వెంకట్రామన్ రామకృష్ణన్ డి) అనిల్ భరద్వాజ్

**32.** ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) న్యూయార్క్ బి) లండన్ సి) బెర్లిన్ డి) జెనీవా

**33.** ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వాతావరణ మార్పులపై అవగాహన కల్పించేందుకు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్న 'ఎర్త్ అవర్' కార్యక్రమాన్ని ఏ సంవత్సరంలో తొలిసారిగా నిర్వహించారు?

ఎ) 2003 బి) 2005 సి) 2007 డి) 2009

**34.** ఐసీసీ ప్రకటించిన ప్రపంచకప్ జట్టు – 2015కు కెప్టెన్?

ఎ) బ్రెండన్ మెక్‌కల్లమ్, న్యూజిలాండ్ బి) మహేంద్రసింగ్ ధోనీ, ఇండియా

సి) ఏబీ డివిలియర్స్, దక్షిణాఫ్రికా డి) కుమారసంగక్కర, శ్రీలంక

**35.** 'నల్లధనం' నిల్వలకు ప్రసిద్ధిగాంచిన దేశం?

ఎ) సింగపూర్ బి) స్పెయిన్ సి) స్వాజిలాండ్ డి) స్విట్జర్లాండ్

**36.** చారిత్రక 'తియాన్మెన్ స్క్వేర్' ఏ నగరంలో ఉంది?

ఎ) బీజింగ్ బి) లండన్ సి) న్యూయార్క్ డి) పారిస్

**37.** భారత్‌తో 1965 యుద్ధం 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని పాకిస్థాన్ ఇటీవల ఏ రోజున దేశ వ్యాప్తంగా ఘనంగా రక్షణ దినోత్సవం నిర్వహించింది?

ఎ) 2015 సెప్టెంబరు 6 బి) 2015 అక్టోబరు 6 సి) 2015 నవంబరు 6 డి) 2015 డిసెంబరు 6

**38.** హంగేరీ రాజధాని?

ఎ) పెసో బి) బుడాపెస్ట్ సి) పాంగ్‌యాంగ్ డి) స్టాక్‌హోమ్

**39.** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలోని మొత్తం సభ్య దేశాల సంఖ్య?

ఎ) 5 బి) 10 సి) 15 డి) 20

**40.** ఐరాస జనరల్ అసెంబ్లీలోని మొత్తం సభ్య దేశాల సంఖ్య?

ఎ) 133　బి) 153　సి) 173　డి) 193

**41.** చంద్రుడి ఉపరితలంపై అంతరిక్షనౌకలు దిగేందుకు అనువైన ప్రాంతాన్ని చంద్రయాన్ ఉపగ్రహంలోని ఏ పరికరం గుర్తించింది?

ఎ) లూనార్‌ప్రోబ్　బి) టెర్రేయిన్ మ్యాపింగ్ కెమెరా

సి) ఇమేజింగ్ ఎక్స్‌రే పరికరం　డి) రేడియేషన్ డోస్ మానిటర్

**42.** దేశంలో మొదటిసారిగా ఏ రాష్ట్రం ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చింది?

ఎ) ఆంధ్రప్రదేశ్　బి) తెలంగాణ　సి) తమిళనాడు　డి) గుజరాత్

**43.** 2.5 నుంచి 2.8 మాక్ వేగంతో ప్రయాణించే 'బ్రహ్మోస్' క్షిపణి పరిధి ఎంత?

ఎ) 750 కి.మీ.　బి) 500 కి.మీ.　సి) 290 కి.మీ.　డి) 350 కి.మీ.

**44.** ఇటీవల 'అన్నపూర్ణ' అనే పేరున్న సూపర్ కంప్యూటర్‌ను అభివృద్ధిచేసిన సంస్థ ఏది?

ఎ) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమెటికల్ సైన్సెస్　బి) ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్

సి) ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా　డి) ఇండియన్ కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్

**45.** భూమి చుట్టూ పరిభ్రమిస్తోన్న వ్యోమగామికి ఆకాశం ఏ రంగులో కనిపిస్తుంది?

ఎ) నీలిరంగు　బి) నలుపు రంగు　సి) తెలుపు రంగు　డి) పసుపు రంగు

**46.** ఎలక్ట్రాన్‌ను కనుక్కున్న శాస్త్రవేత్త ఎవరు?

ఎ) జె.జె.థామ్సన్　బి) జేమ్స్ చాడ్విక్　సి) నీల్స్‌బోర్　డి) సోమర్‌ఫీల్డ్

**47.** కంప్యూటర్‌లో ఉపయోగించే 'ఇంటిగ్రేటెడ్ చిప్'ను ఏ పదార్థంతో తయారు చేస్తారు?

ఎ) రాగి　బి) కార్బన్　సి) సిలికాన్　డి) అభ్రకం

**48.** కిందివాటిలో ఫ్యూజు తీగ లక్షణం ఏది?

ఎ) ఎక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం　బి) ఎక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

సి) తక్కువ నిరోధం, తక్కువ ద్రవీభవన స్థానం　డి) తక్కువ నిరోధం, ఎక్కువ ద్రవీభవన స్థానం

**49.** కిందివాటిలో ఏ ఇంధనాన్ని 'ట్రాన్స్ ఎస్టరిఫికేషన్' ప్రక్రియ ద్వారా తయారు చేస్తారు?

ఎ) డీజిల్　బి) బయోడీజిల్　సి) ఆల్కహాల్　డి) సహజవాయువు

**50.** మనం తీసుకున్న ఆక్సిజన్‌లో ఎంతభాగాన్ని మెదడు వినియోగించుకుంటుంది?

ఎ) 10%　బి) 20%　సి) 5%　డి) 30%

**51.** ఏ అంతస్స్రావ గ్రంథిని 'మాస్టర్ గ్లాండ్' అంటారు?

ఎ) పిట్యూటరీ గ్రంథి　బి) కాలేయం　సి) పీనల్ గ్రంథి　డి) థైరాయిడ్ గ్రంథి

**52.** ఆపిల్ పండులో మనం ఏ భాగాన్ని ఆహారంగా ఉపయోగిస్తాం?

ఎ) అండాశయం　బి) విత్తనాలు　సి) పుష్పాసనం　డి) పుష్పవృంతం

**53.** శైవలాల అధ్యయనాన్ని ఏమని పిలుస్తారు?

ఎ) ఆల్గాలజీ　బి) ఫైకాలజీ　సి) మైకాలజీ　డి) బ్రయాలజీ

**54.** కింది ఏ జీవుల్లో 'శబ్దిని' అనే నిర్మాణం ఉండి ధ్వని ఉత్పత్తికి ఉపయోగపడుతుంది?

ఎ) కప్ప　బి) ఏనుగు　సి) కుక్క　డి) పక్షులు

**55.** బొప్పాయి నుంచి లభించే 'పపాయిన్' అనే ఎంజైమ్ వేటిపై ప్రభావం చూపుతుంది?

ఎ) పిండిపదార్థాలు బి) ప్రొటీన్లు సి) లిపిడ్లు డి) విటమిన్లు

**56.** కూరగాయలు, అలంకరణ మొక్కలను పోషక జలాల్లో పెంచడాన్ని ఏమని పిలుస్తారు?

ఎ) హైడ్రోఫోనిక్స్ బి) కణజాల వర్ధనం

సి) పోషక వర్ధనం డి) వెజిటబుల్ కల్చర్

**57.** మశూచి టీకాను కనుక్కున్న ఏ శాస్త్రవేత్తను 'ఇమ్యూనాలజీ పిత' అని అంటారు?

ఎ) ల్యూవెన్‌హుక్ బి) హిప్పోక్రేటస్

సి) ఎడ్వర్డ్ జెన్నర్ డి) అరిస్టాటిల్

**58.** కిందివాటిలో నిజమైన చేప ఏది?

ఎ) సిల్వర్‌ఫిష్ బి) స్టార్‌ఫిష్ సి) డెవిల్ ఫిష్ డి) క్యాట్ ఫిష్

**59.** అంతర్జాతీయ వరి పరిశోధనా కేంద్రం ఎక్కడ ఉంది?

ఎ) జపాన్ బి) హాంకాంగ్ సి) మనీలా డి) సింగపూర్

**60.** భారత్‌లో 1980 నుంచి ల్యాండ్ స్లైడ్స్ గురయ్యే ప్రాంతాలను గుర్తించడానికి ఏ పద్ధతిని ఉపయోగిస్తున్నారు?

ఎ) లాండ్ స్లైడ్ జొనేషన్ మ్యాపింగ్ బి) లాండ్ డెవలప్‌మెంట్ జోనింగ్

సి) లాండ్ రిక్లమేషన్ జోనింగ్ డి) లాండ్ డిజాస్టర్ మ్యాపింగ్

**61.** విపత్తు తీవ్రతను సాధారణంగా దేని ఆధారంగా అంచనావేస్తారు?

ఎ) ప్రాణనష్టం బి) ఆస్తినష్టం

సి) ప్రాణ, ఆస్తినష్టం డి) విద్యుత్ ఉపకరణాల నష్టం

**62.** రాష్ట్ర క్రైసిస్ మేనేజ్‌మెంట్ అధ్యక్షుడిగా ఎవరు వ్యవహరిస్తారు?

ఎ) రాష్ట్ర ముఖ్యకార్యదర్శి బి) రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి

సి) రాష్ట్ర ఆర్థికమంత్రి డి) రాష్ట్ర ముఖ్యమంత్రి

**63.** భారత రాష్ట్రాల విస్తృత వైపరీత్య వివరణను ప్రతిబింబించే వల్నరబిలిటీ అట్లాస్‌ను తయారు చేసిందెవరు?

ఎ) బిల్డింగ్ మెటీరియల్స్ అండ్ టెక్నాలజీ ప్రమోషన్ కౌన్సిల్

బి) ఇండియా మెటీరియోలాజికల్ డిపార్ట్‌మెంట్

సి) డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్

డి) యునెస్కో

**64.** 'ధరిత్రీ సదస్సు' జరిగిన సంవత్సరం–

ఎ) 1991 బి) 1992 సి) 1993 డి) 1995

**65.** కాక్రపరా అటామిక్ పవర్‌స్టేషన్ కింది ఏ రాష్ట్రంలో ఉంది?

ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) మధ్యప్రదేశ్

**66.** మన దేశంతో ఎక్కువ భూ సరిహద్దున్న పొరుగు దేశం ఏది?

ఎ) చైనా బి) బంగ్లాదేశ్ సి) మయన్మార్ డి) పాకిస్థాన్

**67.** హిమాలయాల్లో వేటిని 'లెస్సర్ హిమాలయాలు' అంటారు?

ఎ) హిమాద్రి బి) శివాలిక్స్ సి) హిమాచల్ డి) కుమయూన్

**68.** మనదేశంలోని ఏ ప్రాంతాన్ని 'డస్ట్ ఆఫ్ మౌంటేన్స్' అని పిలుస్తారు?

ఎ) ఉత్తర మైదానం
బి) శివాలిక్స్
సి) పశ్చిమ కనుమలు
డి) ఆరావళికి పశ్చిమాన ఉన్న థార్ ఎడారి

**69.** కింది ఏ రాష్ట్రం నుంచి మాండవి నది ప్రవహిస్తుంది?

ఎ) కేరళ
బి) గోవా
సి) కర్ణాటక
డి) తమిళనాడు

**70.** ఏ నేలల కలయిక ద్వారా 'లోమీ' నేల ఏర్పడుతుంది?

ఎ) ఒండ్రు, బంకమట్టి, ఇసుక
బి) ఒండ్రు, ఎర్రమట్టి, ఇసుక
సి) ఇసుక, నల్లమట్టి, ఎర్రమట్టి
డి) లేటరైట్, ఇసుక, ఒండ్రు

**71.** 'హెవీ ఇంజినీరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా'ను ఎక్కడ స్థాపించారు?

ఎ) రాంచి – ఝార్ఖండ్
బి) కోల్‌కతా
సి) అహ్మదాబాద్ – గుజరాత్
డి) హైదరాబాద్

**72.** 'మయూరాక్షి' నీటి పారుదల ప్రాజెక్టు ఎక్కడ ఉంది?

ఎ) పశ్చిమ్ బంగ
బి) బిహార్
సి) కర్ణాటక
డి) మధ్యప్రదేశ్

**73.** భారత్‌లో మొసళ్ల సంరక్షణ కోసం క్రోకోడైల్ బ్యాంకును ఎక్కడ ఏర్పాటు చేశారు?

ఎ) చెన్నై
బి) హైదరాబాద్
సి) బెంగళూరు
డి) మధురై

**74.** మాంగ్రూవ్ అడవులు ఎక్కువగా ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?

ఎ) పశ్చిమ్ బంగ
బి) కేరళ
సి) ఆంధ్రప్రదేశ్
డి) తమిళనాడు

**75.** అనంత పద్మనాభస్వామి ఆలయం ఎక్కడ ఉంది?

ఎ) అనంతగిరి (రంగారెడ్డి)
బి) చేవెళ్ల (రంగారెడ్డి)
సి) హన్మకొండ (వరంగల్)
డి) పాలంపేట (వరంగల్)

**76.** తెలంగాణ సిద్ధాంతవేత్తగా పేరొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఏ జిల్లాకు చెందినవాడు?

ఎ) ఖమ్మం
బి) హైదరాబాద్
సి) రంగారెడ్డి
డి) వరంగల్

**77.** తెలంగాణలో ఏ జిల్లాలో 'గుసాడి' నృత్యం ప్రాచుర్యంలో ఉంది?

ఎ) ఆదిలాబాద్
బి) ఖమ్మం
సి) కరీంనగర్
డి) నల్గొండ

**78.** 'చెంచుజాతి' వారు అధికంగా ఉన్న జిల్లా ఏది?

ఎ) వరంగల్
బి) ఖమ్మం
సి) నల్గొండ
డి) మహబూబ్‌నగర్

**79.** హైదరాబాద్‌లో ముందుగా బోనాలు ఎక్కడ ప్రారంభమవుతాయి?

ఎ) గోల్కొండ జగదాంబికా ఆలయం
బి) సికింద్రాబాద్ మహంకాళీ ఆలయం
సి) బల్కంపేట పోచమ్మ ఆలయం
డి) జూబ్లీహిల్స్ పెద్దమ్మ ఆలయం

**80.** మహారాష్ట్ర సరిహద్దు నుంచి ఆదిలాబాద్ మీదుగా ఆంధ్రప్రదేశ్ సరిహద్దు వరకు ఉన్న జాతీయ రహదారి ఏది?

ఎ) ఎన్‌హెచ్–44
బి) ఎన్‌హెచ్–50
సి) ఎన్‌హెచ్–65
డి) ఎన్‌హెచ్–63

**81.** ఒడిశాతో సరిహద్దు ఉన్న ఖమ్మం జిల్లాలోని మండలం ఏది?

ఎ) భద్రాచలం
బి) భూర్గంపాడు
సి) చింతూరు
డి) వేలేరుపాడు

**82.** 'పాండవుల గుట్టలు' ఏ జిల్లాలో ఉన్నాయి?

ఎ) వరంగల్ బి) ఆదిలాబాద్ సి) మహబూబ్‌నగర్ డి) మెదక్

**83.** తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న 'సునందిని' అనే పథకం ఉద్దేశం ఏమిటి?

ఎ) గొర్రెలు, మేకల పెంపకం బి) లేగదూడల ఆహార సబ్సిడీ

సి) చిన్న పిల్లల పోషక విలువలు డి) గర్భిణీ స్త్రీలకు పోషక విలువలు

**84.** దక్షిణ తెలంగాణలో 'అగ్రోక్లైమాటిక్ జోన్' ప్రధాన కేంద్రం ఎక్కడ ఉంది?

ఎ) జగిత్యాల బి) వరంగల్ సి) పాలెం డి) చింతపల్లి

**85.** అర్జెంటీనాలోని సవన్నా గడ్డి భూములను ఏమంటారు?

ఎ) కంపాలు బి) పంపాలు సి) లానోలు డి) డౌనులు

**86.** ఆస్ట్రేలియాలోని బ్రోకెన్ హిల్స్ (Broken Hills) కింది ఏ ఖనిజానికి ప్రసిద్ధి?

ఎ) బంగారం బి) సీసం, యశదం సి) పెట్రోలియం డి) నైట్రేట్స్

**87.** పైన్, ఫర్, స్ప్రూస్ అనే రకాలకు చెందిన చెట్లు కింది ఏ అడవుల్లో కనిపిస్తాయి?

ఎ) సతత హరిత అరణ్యాలు బి) శృంగాకార అరణ్యాలు

సి) గ్జీరోఫైట్స్ డి) సెల్వాలు

**88.** ప్రపంచంలో గొప్ప పగులు లోయ నది అయిన 'రైన్' కింది ఏ పర్వతాల మధ్య ప్రవహిస్తుంది?

ఎ) ఆల్ఫ్స్, బ్లాక్ ఫారెస్ట్ బి) వాస్‌జెస్, బ్లాక్ ఫారెస్ట్

సి) జురా, మాసిఫ్ డి) హిమాలయాలు, కున్‌లున్

**89.** కింది ఏ సందర్భంలో చంద్ర గ్రహణం ఏర్పడుతుంది?

ఎ) సూర్యుడు, చంద్రుడు, భూమి వరుస సరళరేఖలో ఉండాలి.

బి) భూమి ప్రచ్ఛాయలో చంద్రుడు ఉండాలి.

సి) భూమికి, సూర్యుడికి మధ్యలో చంద్రుడు ఉండాలి.

డి) సూర్యుడు, చంద్రుడు, భూమి ఒకదానికొకటి లంబ దిశలో ఉండాలి.

**90.** కిందివాటిలో అధివృత్తం ఏది?

ఎ) కర్కటరేఖ బి) మకరరేఖ సి) $0^{\circ}$ రేఖాంశం డి) భూమధ్యరేఖ

**91.** ఆస్ట్రనామికల్ యూనిట్ అంటే ఏమిటి?

ఎ) సూర్యుడు, చంద్రుడి మధ్య దూరం

బి) సూర్యుడు, భూమికి మధ్య దూరం

సి) భూమి, చంద్రుడి మధ్య దూరం

డి) నక్షత్రాల మధ్య దూరం

**92.** భూమి తన చుట్టూ తాను తిరగడానికి కచ్చితంగా ఎంత సమయం పడుతుంది?

ఎ) 24 గంటలు

బి) 23 గంటల 50 నిమిషాలు

సి) 23 గంటల 56 నిమిషాల 4.09 సెకన్లు

డి) 23 గంటల 53 నిమిషాల 4.09 సెకన్లు

**93.** కిందివాటిలో నారింజ రంగులో కనిపించే గ్రహం ఏది?

ఎ) భూమి బి) అంగారకుడు సి) శని డి) యురేనస్

**94.** అంతర్జాతీయ దినరేఖ కింది ఏ మహాసముద్రం పైనుంచి పయనించదు?

ఎ) పసిఫిక్ మహాసముద్రం బి) అట్లాంటిక్ మహాసముద్రం

సి) ఆర్కిటిక్ మహాసముద్రం డి) అంటార్కిటిక్ మహాసముద్రం

**95.** 'అహ్మదీయ ఉద్యమం' నాయకుడు ఎవరు?

ఎ) సయ్యద్ వజీర్ బి) మీర్జా గులాం అహ్మద్

సి) మహమ్మద్ షఫి డి) కరామత్ అలీ

**96.** 'దక్షిణేశ్వర యోగి'గా పేరుగాంచిన వ్యక్తి ఎవరు?

ఎ) చైతన్య మహాప్రభు బి) జ్ఞానేశ్వర్

సి) వివేకానందుడు డి) రామకృష్ణ పరమహంస

**97.** 1920లో 'అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్'ను స్థాపించిందెవరు?

ఎ) ఎన్.ఎం. జోషి బి) లాలా లజపతిరాయ్

సి) సుభాస్ చంద్రబోస్ డి) ఎమ్.ఎన్. రాయ్

**98.** కాళిదాసు రచించిన 'అభిజ్ఞాన శాకుంతలం'ను ఆంగ్లంలోకి అనువదించినవారు?

ఎ) బంకించంద్రచటర్జీ బి) మధుసూదన్ దత్

సి) చార్లెస్ విల్కిన్స్ డి) విలయం జోన్స్

**99.** పాకిస్థాన్ జాతీయ ఉద్యమ స్థాపకుడిగా ఎవరిని పేర్కొంటారు?

ఎ) మహమ్మద్ ఇక్బాల్ బి) చౌదరీ రెహమత్ అలీ

సి) మహ్మద్ అలీ జిన్నా డి) లియఖత్ అలీ

**100.** ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని రద్దు చేసిన గవర్నర్ జనరల్?

ఎ) రాబర్ట్‌క్లైవ్ బి) వారన్ హేస్టింగ్స్ సి) కారన్‌వాలిస్ డి) వెల్లస్లీ

**101.** రాజ్యసంక్రమణ సిద్ధాంతాన్ని ఉపసంహరించిన వైస్రాయి?

ఎ) కానింగ్ బి) ఎల్గిన్ సి) జాన్‌లారెన్స్ డి) మేయో

**102.** మత కలహాల కారణంగా చంపబడిన ఆర్యసమాజ నాయకుడు?

ఎ) స్వామి సహజానంద బి) స్వామి శ్రద్ధానంద

సి) స్వామి వివేకానంద డి) స్వామి స్వరూపానంద

**103.** 'ఇరాన్ నెపోలియన్'గా పేరుగాంచిన వ్యక్తి?

ఎ) నాదిర్షా బి) అహ్మద్‌షా సి) మహమ్మద్‌షా డి) సమీర్‌షా

**104.** నవాబ్ మీర్ జాఫర్ ఏ వ్యాధితో బాధపడ్డాడు?

ఎ) ట్యూబర్‌క్యులోసిస్ బి) పార్కిన్సన్స్ వ్యాధి

సి) ఎపిలెప్సీ డి) కుష్ఠు

**105.** తెలంగాణ మధ్యయుగ సమాజంలోని కులవ్యవస్థపై ధ్వజమెత్తి నిరసించిన మతం?

ఎ) వీరశైవం బి) వైష్ణవం సి) బౌద్ధం డి) జైనం

**106.** తెలంగాణలో దేవాలయాలను నిర్మించే సంప్రదాయం ఎవరి కాలంలో ప్రారంభమైంది?

ఎ) శాతవాహనులు  బి) ఇక్ష్వాకులు  సి) విష్ణుకుండినులు  డి) చాళుక్యులు

**107.** చాళుక్యుల కాలం నాటి భూములను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

ఎ) 5  బి) 4  సి) 6  డి) ఏదీకాదు

**108.** తెలంగాణలో ఇత్తడి, కంచు పరిశ్రమకు ప్రధాన కేంద్రమేది?

ఎ) పెంబర్తి  బి) చందూరు

సి) నిర్మల్  డి) పెంబర్తి, చందూరు

**109.** ఇక్ష్వాకులు శిల్పకళకు వాడిన రాయి?

ఎ) ఆకుపచ్చ పాలరాయి  బి) ఇసుకరాయి  సి) నలుపురాయి  డి) ఏదీకాదు

**110.** కొయ్య దిమ్మెలపై అందమైన డిజైనులను చిత్రించి రంగులో ముంచి అద్దే కళకు గల పేరేంటి?

ఎ) కలంకారీ  బి) అద్దకం  సి) పటచిత్రం  డి) ఏదీకాదు

**111.** కుతుబ్‌షాహీల కాలం నాటి ప్రముఖ తత్త్వవేత్త, కాలజ్ఞానిని గుర్తించండి.

ఎ) వేమన్న  బి) పోతులూరి వీరబ్రహ్మం

సి) క్షేత్రయ్య  డి) త్యాగయ్య

**112.** తెలంగాణ రాష్ట్ర పుష్పం ఏది?

ఎ) తంగేడు  బి) జిల్లేడు  సి) మారేడు  డి) గులాబీ

**113.** తెలంగాణ అన్నవరంగా ప్రసిద్ధిగాంచిన గూడెంగుట్ట సత్యనారాయణస్వామి దేవాలయం ఏ జిల్లాలో ఉంది?

ఎ) ఆదిలాబాద్  బి) నిజామాబాద్

సి) కరీంగనర్  డి) మెదక్

**114.** గోల్కొండ పత్రికను ఎవరు స్థాపించారు?

ఎ) మాడపాటి హనుమంతరావు  బి) సురవరం ప్రతాపరెడ్డి

సి) గడియారం రామకృష్ణశర్మ  డి) కపిలవాయి లింగమూర్తి

**115.** ప్రస్తుత జన్మలో మంచి, చెడు కార్యక్రమాలకు అనుగుణంగా వారికి సామాజిక ఫలాలు అంతస్థుల్లో లభిస్తాయని తెలిపేది?

ఎ) సంచితకర్మ  బి) ప్రారబ్ద కర్మ  సి) క్రియాత్మ కర్మ  డి) అన్నీ

**116.** మహిళలపై హింసకు వ్యతిరేక దినం?

ఎ) నవంబరు 25  బి) నవంబరు 26  సి) నవంబరు 27  డి) నవంబరు 28

**117.** వరకట్నం కేసులు అత్యధికంగా ఉన్న రాష్ట్రం?

ఎ) ఉత్తర్‌ప్రదేశ్  బి) ఒడిశా  సి) మధ్యప్రదేశ్  డి) బిహార్

**118.** హైదరాబాద్‌కు తెలంగాణలోని ఏ జిల్లా నుంచి ఎక్కువగా వలసలు జరుగుతున్నాయి?

ఎ) వరంగల్  బి) కరీంనగర్  సి) మహబూబ్‌నగర్  డి) ఖమ్మం

**119.** సామాజిక అవ్యవస్థత అనే భావన తొలిసారిగా ఎవరు ప్రవేశపెట్టారు?

ఎ) పరల్ దుర్బెయ్  బి) డబ్ల్యూ.ఐ.థామస్

సి) టాల్కాట్ పార్సన్స్  డి) విలియం అగ్ బర్న్

**120.** సామాజిక ఉద్యమ ప్రధాన లక్షణం?

ఎ) సామాజిక పరివర్తన దిశగా పయనించడం  బి) సమష్టి చర్య

సి) సమష్టి చర్య సుదీర్ఘ కాలం ఉండటం  డి) అన్నీ

ప్రశ్న (121 – 124): ఇచ్చిన బార్ పటం ఒక రాష్ట్రంలో 1951, 1956 సంవత్సరాల్లోని విభిన్న రకాల మెడికల్ ట్రీట్‌మెంట్ సెంటర్ల సంఖ్యను తెలుపుతుంది.




**పటం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి?**

**121.** 1951 నుంచి 1956 వరకు ఏ రకమైన మెడికల్ ట్రీట్‌మెంట్ సెంటర్ల సంఖ్య గణనీయంగా పెరిగింది?

ఎ) డిస్పెన్సరీ　　బి) హాస్పిటల్

సి) మెడికల్ క్లినిక్స్　　డి) హెల్త్ సెంటర్స్

**122.** 1951 నుంచి 1956 వరకు ఏ రకమైన మెడికల్ ట్రీట్‌మెంట్ సెంటర్ల సంఖ్య పెరుగుదల శాతం కనిష్ఠం?

ఎ) డిస్పెన్సరీ　　బి) హాస్పిటల్

సి) మెడికల్ క్లినిక్స్　　డి) హెల్త్ సెంటర్స్

**123.** 1951 నుంచి 1956 వరకు మెడికల్ ట్రీట్‌మెంట్ సెంటర్లలో పెరుగుదల శాతమెంత?

ఎ) 30%　　బి) 31%　　సి) 32%　　డి) 40%

**124.** మెడికల్ క్లినిక్ సెంటర్ల పెరుగుదల శాతం, డిస్పెన్సరీ సెంటర్ల పెరుగుదల శాతానికి ఎన్నిరెట్లు?

ఎ) 40 రెట్లు　　బి) 4 రెట్లు　　సి) 10 రెట్లు　　డి) 15 రెట్లు

**125.** కింది సంఖ్యల్లో ప్రశ్నార్థకం (?) స్థానంలో ఉండాల్సిన విలువ ఏది?

1, 3, 6, 10, 15, ?

ఎ) 19　　బి) 20　　సి) 21　　డి) 122

**126.** SOUND: TNVME :: NOISE: ........

ఎ) OJNRF　　బి) ONJRF　　సి) ONJFR　　డి) ONFJR

**127.** ఈ రోజు గురువారం అయితే 72 రోజుల తర్వాత ఏ వారం అవుతుంది?

ఎ) గురువారం　　బి) శుక్రవారం　　సి) శనివారం　　డి) ఆదివారం

**128.** B సోదరి A; B తల్లి C; C తండ్రి D; D తల్లి E అయితే Dకి A ఏమవుతుంది?

ఎ) సోదరి | బి) తల్లి | సి) మనుమరాలు | డి) మనుమడు

**129.** **ప్రకటన:** ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ ఉల్లి ధరలు పెరుగుతాయని వ్యాపారులు ఆశిస్తున్నారు.

**పర్యవసానాలు:** 1. ప్రభుత్వం ఉల్లిపాయలను నిల్వ ఉంచి భవిష్యత్‌లో ధరలు పెరగకుండా చూడాలి.

2. ఉల్లిపాయల కొరతకాలంలో ప్రభుత్వం రైతుబజార్లలో సరైన ధరకు లభించేలా చేయాలి.

ఎ) 1 మాత్రమే అనుసరిస్తుంది | బి) 2 మాత్రమే అనుసరిస్తుంది

సి) రెండూ అనుసరిస్తాయి | డి) రెండూ అనుసరించవు

**130.** **ప్రకటన:** డిటర్జెంట్లను బట్టలు శుభ్రం చేయడానికే ఉపయోగిస్తారు.

**ఊహనలు:** 1. డిటర్జెంట్లు అధిక నురగనిస్తాయి.

2. డిటర్జెంట్లు గ్రీజు, మురికిని పోగొట్టడానికి సహాయపడతాయి.

ఎ) 1 మాత్రమే సరైంది | బి) 2 మాత్రమే సరైంది

సి) రెండూ సరైనవి | డి) రెండూ సరికావు

**131.** **ప్రకటనలు:** కొన్ని కుక్కలు బల్లులు

కొన్ని బల్లులు పిల్లులు

**తీర్మానాలు:** 1. కొన్ని కుక్కలు పిల్లులు

2. కొన్ని పిల్లులు కుక్కలు

ఎ) 1 మాత్రమే అనుసరిస్తుంది | బి) 1, 2 అనుసరిస్తాయి

సి) రెండూ అనుసరిస్తాయి | డి) రెండూ అనుసరించవు

**132.** కింది వస్తువులను వాటి బరువుల ఆధారంగా ఆరోహణక్రమంలో అమర్చగా మధ్యలో వచ్చే వస్తువేది?

1) పెన్ను 2) కత్తి 3) పెన్సిల్ 4) పేపర్ వెయిట్ 5) కుర్చీ

ఎ) పెన్ను | బి) కత్తి | సి) పెన్సిల్ | డి) కుర్చీ

**(133 – 135) సూచనలు:** కింది సంఖ్యలను జాగ్రత్తగా పరిశీలించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

1) మోహన్, రవి విద్యావేత్తలు, పారిశ్రామికవేత్తలు

2) నవీన్, మోహన్ విద్యావేత్తలు

3) రవి, శ్రీధర్ రాజకీయవేత్తలు, పారిశ్రామికవేత్తలు

4) నవీన్, శ్రీధర్ రాజకీయవేత్తలు

**133.** విద్యావేత్త, పారిశ్రామికవేత్త, రాజకీయవేత్త అయినవారెవరు?

ఎ) నవీన్ | బి) మోహన్ | సి) రవి | డి) శ్రీధర్

**134.** రాజకీయవేత్త, విద్యావేత్త అయినవారెవరు?

ఎ) మోహన్ | బి) నవీన్ | సి) రవి | డి) శ్రీధర్

**135.** పారిశ్రామికవేత్త, రాజకీయవేత్త అయి విద్యావేత్త కానిది ఎవరు?

ఎ) మోహన్ | బి) నవీన్ | సి) రవి | డి) శ్రీధర్

**136.** Don't make so much noise. Noriko is try to study for her ESL test!

ఎ) try | బి) tries | సి) tried | డి) is trying

**137.** Jun – Sik clean his teeth before breakfast every morning.

ఎ) Will cleaned	బి) is cleaning	సి) cleans	డి) cleaning

**138.** Sorry, she can't come to the phone. She .............a bath!

ఎ) is having	బి) having	సి) have	డి) has

**139.** This film is ............... than his last one.

ఎ) best	బి) good	సి) better	డి) None

**140.** INTRICATE ............... (Antonym)

ఎ) Foolish	బి) Simple	సి) Straight forward	డి) Easy

**141.** INIMICAL ............... (Antonym)

ఎ) Friendly	బి) Cheerful	సి) Neutral	డి) Emotional

**142.** OBLIGATORY ............... (Synonyms)

ఎ) Useful	బి) required	సి) stubborn	డి) agreeable

**143.** CONNOISSEUR ............... (Synonyms)

ఎ) ignorant	బి) interpreter	సి) lover of art	డి) delinquent

**144.** Quinine tastes bitter.

ఎ) Quinine is bitter when it is tasted	బి) Quinine is bitter tasted

సి) The taste of quinine is bitter	డి) Quinine is fasted bitter

**145.** One who is in charge of museum

ఎ) Curator	బి) Supervisor	సి) Caretaker	డి) Warden

**146.** What amused you?

ఎ) What you are made to amuse by?	బి) By what are you being amused?

సి) By what were you amused?	డి) By what have you been amused?

**147.** They said to him, "we will destroy your homestead".

ఎ) They said to him they will destroy his homestead

బి) They told him they would destroy their homestead

సి) They told him that they can destroy his homestead

డి) They told him that they would destroy his homestead

**148.** "You can phone from my office," he said.

ఎ) He said that he could phone from his office

బి) He said you could phone from his office

సి) He said that I can phone from your office

డి) He said I can phone from my office

**149.** A voice loud enough to be heard

ఎ) Audible	బి) Applaudable	సి) Laudable	డి) Oral

**150.** Present opposing arguments or evidence

ఎ) Criticise	బి) Rebuff	సి) Reprimand	డి) Rebut

# KEY

1-డి; 2-ఎ; 3-బి; 4-బి; 5-సి; 6-డి; 7-ఎ; 8-సి; 9-డి; 10-సి; 11-డి; 12-డి; 13-సి; 14-సి; 15-బి; 16-ఎ; 17-సి; 18-బి; 19-ఎ; 20-డి; 21-సి; 22-సి; 23-ఎ; 24-బి; 25-బి; 26-డి; 27-ఎ; 28-బి; 29-ఎ; 30-బి; 31-సి; 32-డి; 33-సి; 34-ఎ; 35-డి; 36-ఎ; 37-ఎ; 38-బి; 39-సి; 40-డి; 41-బి; 42-సి; 43-సి; 44-ఎ; 45-బి; 46-ఎ; 47-సి; 48-ఎ; 49-బి; 50-బి; 51-ఎ; 52-సి; 53-బి; 54-డి; 55-బి; 56-ఎ; 57-సి; 58-డి; 59-సి; 60-ఎ; 61-సి; 62-డి; 63-ఎ; 64-బి; 65-ఎ; 66-బి; 67-సి; 68-ఎ; 69-బి; 70-ఎ; 71-ఎ; 72-ఎ; 73-డి; 74-ఎ; 75-ఎ; 76-డి; 77-ఎ; 78-డి; 79-ఎ; 80-ఎ; 81-సి; 82-ఎ; 83-బి; 84-సి; 85-ఎ; 86-బి; 87-బి; 88-బి; 89-బి; 90-డి; 91-బి; 92-సి; 93-సి; 94-డి; 95-బి; 96-డి; 97-ఎ; 98-డి; 99-బి; 100-బి; 101-ఎ; 102-బి; 103-ఎ; 104-డి; 105-ఎ; 106-సి; 107-ఎ; 108-డి; 109-ఎ; 110-ఎ; 111-బి; 112-ఎ; 113-ఎ; 114-బి; 115-బి; 116-ఎ; 117-బి; 118-సి; 119-బి; 120-డి; 121-డి; 122-బి; 123-సి; 124-సి; 125-సి; 126-బి; 127-సి; 128-సి; 129-సి; 130-బి; 131-డి; 132-బి; 133-సి; 134-బి; 135-డి; 136-డి; 137-సి; 138-ఎ; 139-సి; 140-బి; 141-ఎ; 142-బి; 143-సి; 144-ఎ; 145-ఎ; 146-సి; 147-డి; 148-డి; 149-ఎ; 150-డి.